'ఉప్పల్' అభివృద్ధికి నిరంతరం కృషి

మల్లాపూర్, ఫిబ్రవరి 27 : ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఆయన మంగళవారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ శ్రీనివాస్‌నగర్‌కాలనీలో రూ. 50 లక్షలతో సీసీ రోడ్డు, కృష్ణానగర్‌లో భూగర్భ డ్రైనేజీ, ఓపెన్ జిమ్ పనులను కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని సదరు కాంట్రాక్టర్, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, జలమండలి డీజీఎం సతీశ్, ఏఈ ప్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి,మేనేజర్ వేణుగోపాల్, సంక్షేమసంఘం నాయకులు సుఖేందర్‌రెడ్డి మల్లారెడ్డి, కృష్ణమూర్తి, మల్లేష్‌గౌడ్, వెంకన్న, నర్సింహా, బాల్‌రాజ్, కుమార్‌గౌడ్, అశోక్‌రెడ్డి, రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు జంపాల్‌రెడ్డి, ప్రసాద్‌గౌడ్, నవీన్‌గౌడ్, సాయికుమార్, శివాజీ, శేఖర్‌గౌడ్, అహ్మద్‌గోరి పాల్గొన్నారు.

మల్లాపూర్: మీర్‌పేట్ డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాలనీల అభివృద్ధికి కృషి

ఉప్పల్:కాలనీల అభివృద్ధిలో కాలనీ సంక్షేమ సంఘాల పాత్ర కీలకంగా ఉంటుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ లక్ష్మారెడ్డికాలనీలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. కాలనీల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు, దీర్ఘ కాలిక సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు. కాలనీవాసులకు అం దుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటామన్నారు. సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యేను కాలనీవాసులు సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మేకల హన్మంతరెడ్డి, అర్జున్‌రెడ్డి, శామీర్‌పేట ధర్మారెడ్డి, భరత్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

చర్లపల్లి: నియోజకవర్గ పరిధిలోని ఆలయాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం చర్లపల్లి డివిజన్, ఇందిరా గృహకల్ప కాలనీలోని శివాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మహేశ్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి,యాదగిరి, నర్సింహా,గిరిబాబు,రాజుగౌడ్, బాబు, నరేశ్, శ్రీకాంత్‌రెడ్డి, రాజు, కాలనీ నాయకులు సాగర్‌గౌడ్, వెంకటేశ్, వెంకటేశ్‌గౌడ్, యూసుఫ్, సాయి, చిన్న, ప్రవీణ్ పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలి

కాప్రా: ఉప్పల్ నియోజకవర్గంలో రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యను పరిష్కరించాలని, ప్రతి డివిజన్‌కు రూ.కోటి మంజూరు చేసి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, నీటిసరఫరా సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జలమండలి ఎం.డీ సుదర్శన్‌రెడ్డిని కోరారు. మంగళవారం ఖైరతాబాద్‌లోని జలమండలి కార్యాలయంలో ఎండీ ని కలిసి నియోజక వర్గంలో నెలకొన్న నీటి సమస్యలను, భూగర్భడ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎండీ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు సాయిజెన్‌శేఖర్, జలమండలి అధికారులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే 'బండారి' శంకుస్థాపన

జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డిని కలిసి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్న ఎమ్మెల్యే

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ఘట్‌కేసర్,ఫిబ్రవరి27 : ఈనెల 28 నుంచి జరిగే ఇంటర్ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 28 నుంచి మార్చి 19 వరకు.. ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయనిఅధికారులు తెలిపారు. ఘట్‌కేసర్ మండలంలో మొత్తం ఆరు పరీక్షా కేంద్రాల్లో 33వేల మంది విద్యార్థులు పరీక్షలకు రాయనున్నట్లు వివరించారు. రిషి, శ్రీచైతన్య, చైతన్య కళాశాల, అల్ఫోర్స్, నారాయణ కాలేజ్, శ్రీవివేకానంద కాలేజ్‌లలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షాహాల్‌లోకి రావాలని సూచించారు. సెల్‌ఫోన్లు, ఇతర సామానులు తీసుకురాకూడదని సూచించారు.

ఎల్ ఆర్ఎస్‌తో పేదలకు భారం

మాట్లాడుతున్న ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్,ఫిబ్రవరి27:ప్రభుత్వం అమలు చేస్తున్న ఎల్ఆర్ఎస్‌తో పేదలకు భారం పెరుగుతుందని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన మాట్లాడారు. ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తాం, ఉచితంగా చేస్తాం అని ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు నేడు తిరిగి ఎల్ఆర్ఎస్ భారం ప్రజలపై మోపడం ఏంటని ప్రశ్నించారు.. 1లేదా2 శాతంతో ఎల్ఆర్ఎస్‌ను చేయాలని అన్నారు. గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలను కొత్త రేషన్ కార్డుల జారీ తరువాత అమలు చేయాలని పేర్కొన్నా రు. ఎంపీటీసీలు భాస్కర్‌రెడ్డి,రామారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

కీసర, ఫిబ్రవరి 27: మండల పరిధి చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో భాగంగా మంగళవారం జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యేను ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణగౌడ్, కీసర ఎంపీపీ ఇందిర, ఆలయ ధర్మకర్త శ్రీహరిగౌడ్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్, మాజీ సర్పంచ్ పెంటయ్య, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, శశికాంత్, రాంరెడ్డి, శ్రీనివాస్, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ ప్రణీత పాల్గొన్నారు.

బస్సు కండక్టర్ నిజాయితీ..

బస్సులో మరిచిపోయిన బంగారు నగలబ్యాగు అప్పగింత

బ్యాగును ప్రయాణికురాలికి అప్పగిస్తున్న డిపో మేనేజర్ సుధాకర్, డ్రైవర్ మహేశ్

మేడ్చల్, ఫిబ్రవరి 27 : బస్సులో మరిచిపోయిన బ్యాగును తిరిగి ప్రయాణికురాలికి అప్పగించి కండక్టర్ తన నిజాయితీ చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే...మేడ్చల్ డిపోకు చెందిన 229 బస్సు మంగళవారం సికింద్రాబాద్‌లో బయలుదేరగా.. మేడ్చల్‌కు చెందిన సంతోషి కుమారి బస్సెక్కి.. మేడ్చల్‌లో దిగేటప్పుడు బ్యాగును మరిచిపోయారు. ప్రయాణికులందరూ దిగిపోయిన తర్వాత బస్సును పరిశీలిస్తున్న కండక్టర్ సక్రికి బ్యాగు కన్పించింది. తెరిచి చూడగా అందులో 3 తులాల బంగారు నల్ల పూసల దండ, రూ.2వేల నగదు ఉన్నాయి. వెంటనే కండక్టర్ సక్రి, డ్రైవర్ మహేశ్ బ్యాగును డిపోలో అప్పగించారు. ప్రయాణికురాలు సంతోషికుమారి బస్సు డిపోకు రాగా.. డిపో మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ రామారావు...వెల్ఫేర్ సభ్యుడు బీఎం రాములు, సెక్యూరిటీ, డిపో సిబ్బంది సమక్షంలో ఆమెకు బ్యాగును అప్పగించారు. నిజాయితీగా బ్యాగును అప్పగించిన కండక్టర్, డ్రైవర్‌కు సంతోషికుమారి కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

కమిషనర్ రోనాల్డ్ రోజ్‌కు వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 27 : గౌతంనగర్ డివిజన్‌లోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఇతర సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయాలని స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆమె.. జీహెచ్ ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోజ్ కు కలిసి వినతిపత్రం అందజేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ .. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవి కిరణ్‌కు నిధులు మంజూరు చేయాలని ఫోన్ ద్వారా ఆదేశించినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రంలో నాయకులు మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామి రెడ్డి

మేడ్చల్,ఫిబ్రవరి27: రక్తదానం ప్రాణ దానంతో సమానమని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామి రెడ్డి అన్నారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 800 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సమన్వయకర్త డాక్టర్ రాజారెడ్డి, విద్యార్థి సమన్వయకర్త అర్చన పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి టీవీ వితరణ

మమత వృద్ధాశ్రమ నిర్వాహకురాలు భారతీ కమలాకర్‌కు టీవీ అందజేస్తున్న కార్పొరేటర్ చేతన

రామంతాపూర్, ఫిబ్రవరి 27 : వెంకట్‌రెడ్డినగర్ ఫెవికాల్ క్లబ్ అధ్యక్షుడు చెల్లోజు ఎల్లాచారి ఆధ్వర్యంలో రాంశంకర్‌నగర్ మమతా వృద్ధాశ్రమానికి మంగళవారం టీవీని కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీశ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సమాజ సేవలో ఫెవికాల్ క్లబ్ సంస్థ ముందుందన్నారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు ఎల్లాచారి మాట్లాడుతూ...సమాజంలో మావంతు సేవ గా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్షురాలు భారతీ కమలాకర్, ఫెవికాల్ రీజినల్ మేనేజర్ అజయ్ ఠాకూర్ ఇన్‌చార్జి ఫిరోజ్ అర్జున్, క్లబ్ సభ్యులు మారెపు రవి, పాలా స కనకాచారి, విశ్వనాథుల రామకృష్ణ, నర్సింహచారి,ధనంజయ్,సతీశ్,వేణుచారి, బాలు, లింగం, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

పీర్జాదిగూడ మేయర్ వెంకట్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తున్న కాలనీల ప్రతినిధులు

పీర్జాదిగూడ, ఫిబ్రవరి27: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాకతీయనగర్, ధరణి కాలనీల్లో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిష్కరించాలని కాలనీల ప్రతినిధులు కోరారు. ఈ మేరకు మంగళవారం స్థానిక కార్పొరేటర్ సుభాష్ ఆధ్వర్యంలో స్థానికులు మేయర్ వెంకట్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్‌లోని ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులను ప్రణాళికబద్ధంగా చేపడుతున్నామని తెలిపారు. త్వరలో కాలనీల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎంపల్ల అనంతరెడ్డి, నాయకులు రఘుపతి రెడ్డి, కాలనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం

బోడుప్పల్,ఫిబ్రవరి 27: ప్రపంచ ఎన్‌జీవోల దినోత్సవాన్ని పురస్కరించుకుని బోడుప్పల్ పరిధిలోని అమ్మ ఒడి అనాథాశ్రమంలో బంజార మహిళా ఎన్‌జీవో ఫౌండర్ డా. ఆనంద్, హరిప్రియలు మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఐదు సంవత్సరాలుగా వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలు, దివ్యాంగుల ఆశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

నాలాలో పూడికతీత పనులు సత్వరం పూర్తిచేయాలి

పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, ఫిబ్రవరి 27 : నాలాలో పూడికతీత పనులను సత్వరం పూర్తిచేయాలని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం పెద్దనాలలో పూడికతీత పనులను మంగళవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాలాలపై నిర్మించిన బ్రిడ్జిలను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. పూడిక పనులు పూర్తిచేసి, ప్రజలకు సమస్యలు లేకుండా చూడాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తమవంతు తోడ్పాటు అందిస్తామన్నారు. నాలాల పూడిక పనులు సత్వరం పూర్తిచేసేవిధంగా అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, సమస్యలు లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఈ రూప, వర్క్‌ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, నేతలు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలి



జిమ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్

మల్లాపూర్, ఫిబ్రవరి 27: జిమ్ సెంటర్లు ఏర్పాటు చేయడం వల్ల కాలనీవాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు.

మంగళవారం ఆయన.. మల్లాపూర్ డివిజన్ నాగలక్ష్మీనగర్‌కాలనీలోని జిమ్ సెంటర్‌ను జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోన్ స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఓల్డ్ మ ల్లాపూర్‌లో జిమ్ సెంటర్లో కావాల్సిన సామగ్రిపై చర్చించారు. నెహ్రూ నగర్‌కాలనీ బ్లాక్ -2 వెంకటరమణ కాలనీ, జనప్రియటౌన్‌షిప్, మే ఫ్లవర్ పార్కు, దత్తాత్రేయ కాలనీల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రతి పాదనలు పంపించాలని ఆయన స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్‌ను కోరారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులుప్రవీణ్, రఘు, స్థానిక బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సాయిరెడ్డి కాలనీ సమస్యలు పరిష్కరించాలి

డీసీ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 27: ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయం లో సాయిరెడ్డి కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానికులు డీసీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. అధికారులతో సర్వే చేయించి నివేదికలను ప్రభుత్వానికి పంపిస్తామని అన్నారు. నిధులు మంజూరైన వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దిలీప్, సహదేవుడు, విజయ్, ప్రతాపరెడ్డి, జోగిరాజు, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యత

బాలానగర్ : మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని శోభనకాలనీలోని అరబ్ షా బాబా దర్గాకు రూ.30 లక్షలతో ప్రహ రీ నిర్మాణ పనులను చేపట్టి పూర్తి చేసిన సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు కార్పొరేటర్ సతీశ్‌గౌడ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో మహ్మద్ సలావుద్దీన్ పాల్గొన్నారు.

ఆధునిక డ్రైనేజీని ఏర్పాటు చేస్తాం:ఎమ్మెల్యే

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న గౌతంనగర్ కాలనీవాసులు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 27: అల్వాల్ సర్కిల్ పరిధిలోని కాలనీల్లో ఆధునిక డ్రైనేజీని ఏర్పాటు చేస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మచ్చ బొల్లారం డివిజన్ , శ్రీధాం కాలనీలో బాక్స్ డ్రైనేజీ, యూజీడీ, సీసీ రోడ్లతో పాటు పార్కుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ..గత రెండు దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన డ్రైనేజీ కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయని అన్నారు. కాలనీల్లో జనసాంద్రత పెరగడంతో మురుగునీరు పైపుల నుంచి పారలేక రోడ్లపైకి వస్తున్నాయని అన్నారు. అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామని అన్నారు. నిధులు మంజూరైన వెంటనే అభివృద్ధిపనులను ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్‌కుమార్, కాంతారెడ్డి, కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, నవీన్, రామకృష్ణ, విజయ్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

గౌతంనగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 27 : గౌతంనగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరారు. ఈ మేరకు వారు మంగళవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

తాగునీరు. స్పీడ్ బ్రేకర్లు, విద్యుత్ స్తంభాలు, స్ప్రోర్ట్స్ మెటీరియల్స్ , ట్రాఫిక్, పారిశుధ్యం, బస్ సౌకర్యం, రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మాణాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజలకు మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిరణ్ పట్నాయక్, నరసింహారావు, వసంత్‌కుమార్, తదతరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోండి

బోడుప్పల్, ఫిబ్రవరి27: బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి తాగునీటి సరఫరాపై మేయర్ బుచ్చిరెడ్డి, కమిషనర్ రామలింగం మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎండా కాలం సమీపిస్తున్న నేపథ్యంలో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాటర్‌బోర్డు అధికారులను మేయర్ ఆదేశించారు.తాగునీటి సరఫరాలో వాటర్‌మెన్లపై అనేక ఫిర్యాదులు అందుతున్నాయని,విధినిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే విధుల్లో నుండి తొలగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీజీఎం నిర్మల, మేనేజర్ మమత, కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, నాయకులు రవి గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకు లావాదేవీలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

ర్యాలీని ప్రారంభిస్తున్న లీడ్‌బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, జడ్పీటీసీ అనితలాలయ్య

శామీర్‌పేట, ఫిబ్రవరి 27 : చిన్ననాటి నుంచి బ్యాంకు లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని మేడ్చల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు అన్నారు. లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం శామీర్‌పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ప్రధాన చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి.. బ్యాంకుల నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాంక్ లావాదేవీలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు కల్పిస్తున్న ఎడ్యుకేషన్ లోన్, ఖాతా లావాదేవీలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అనితలాలయ్య, మమతభాయి, ఎంఈవో వసంతకుమారి, పంచాయతీ కార్యదర్శి మౌనిక, కెనరా బ్యాంక్ మేనేజర్ సాగర్, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ పవన్‌కుమార్, బ్యాంకు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఉప్పల్ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1997-98బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు సిల్వల్ జూబ్లీ మహోత్సవాన్ని హబ్సిగూడలోని గ్రాండ్ కినారా హోటల్‌లో ఘనంగా జరుపుకున్నారు. ముందు గా ఒకరు కొకరు పరిచయం చేసుకొని ప్రస్తుతం నిర్వహిస్తున్న విధులపై చర్చించుకున్నారు. 25 సంవత్సరాల క్రితం పాఠశాలలో జరిగిన విషయాలను ఉపాధ్యాయులతో కలిసి నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు మారయ్య, శ్రీనివాస్‌లను ఘనంగా సత్కరించారు.

స్వాతంత్ర్య యోధుడు చంద్రశేఖర్ ఆజాద్‌కు నివాళి

స్వాతంత్ర్య సమర యోధుడు షహీద్ చంద్రశేఖర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

చర్లపల్లి, ఫిబ్రవరి 27: తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు షహీద్ చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని నిర్వహించారు. మంగళవారం ఏఎస్ రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని కేంద్రం స్ఫూర్తి గ్రూప్ కార్యాలయంలో చంద్రశేఖర్ చిత్రపటానికి విజ్ఞానవేత్త శివప్రసాద్ రాజమల్లు, కేంద్రం స్ఫూర్తి గ్రూప్ సభ్యుడు యాదగిరిరావు పూలమాలవేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో స్ఫూర్తి గ్రూప్ సభ్యులు లక్ష్మయ్య, ఏఆర్‌వీ. ప్రసాద్, గిరీశం, రాజమల్లు, శారద, కేకే ఉన్నికృష్ణ, శ్రీనివాస్, గౌసి యా, శ్రీనివాసులు, భాస్కర్‌రావు, శోభ తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన వ్యక్తి మురళి

మురళీ(ఫైల్)

మేడ్చల్, ఫిబ్రవరి 27 : అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం...సిద్దిపేట జిల్లా వర్గల్‌కు చెందిన మోతెకాని మురళి(36) రెండేళ్ల కిందట మేడ్చల్‌కు వలసవచ్చి, చెక్‌పోస్టు సమీపంలో నివాసం ఉంటూ సెక్యూరిటీ గార్డు గావిధులు నిర్వహిస్తున్నాడు.వారంక్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో భార్య పిల్లలతో సహా పుట్టింటికి వెళ్లింది.ఒక్కడే ఉంటున్న మురళి మద్యానికి బానిసయ్యాడు. రెండు రోజులుగా ఇంట్లో నుంచి బయటికి రాలేదు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు వచ్చి చూడగా మృతి చెంది ఉన్నాడు.ఈమేరకు పోలీసులు కేసు ద